క్లుప్తంగా

డిక్షనరీలు అందజేత



పాన్‌గల్: మండలంలోని వెంగళాయిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామవాసి రాజశేఖర్‌రెడ్డి రూ. 5 వేల విలువైన ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు, ప్యాడ్లను మంగళవారం సర్పంచ్ అశోక్ రెడ్డి, ఎంపీటీసీ రవి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటేష్‌యాదవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'గృహలక్ష్మి' దరఖాస్తుల పరిశీలన

పాన్‌గల్: మండలంలో బుధవారం నుంచి గ్రామాల వారిగా 'గృహలక్ష్మి' దరఖాస్తులను పరిశీలించనున్నట్లు ఎంపీడీఓ నాగేశ్వర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తులదారులు అందుబాటులో ఉండి పంచాయతీ కార్యదర్శులకు సహకరించాలని ఎంపీడీఓ సూచించారు.

మైక్‌సెట్ వితరణ



వీపనగండ్ల: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలకు మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు ముంత మల్లయ్యయాదవ్ మైక్ సెట్‌ను వితరణగా అందజేశారు. పాఠశాల విద్యార్థుల వినియోగం కోసం మైక్ సెట్‌ను అందజేశానని ఆయన తెలియజేశారు. దాతను మంగళవారం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమలేశ్వర్‌రావు, ఎంపీడీఓ కతలప్ప, సర్పంచ్ నర్సింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందించాలి



అమరచింత: కేజీబీవీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు ప్రతినిత్యం ప్రభుత్వ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ డాక్టర్ చుక్క మాలతి, జెడ్పీటీసీ మార్క సరోజ అన్నారు. మండలంలోని కేజీబీవీ పాఠశాలను మంగళవారం మంగళవారం ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలతో పాటు వంట గది, స్టాక్ రూంలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జ్యోతి, వైస్‌ఎంపీపీ బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రవహించే నీటిలో ఈత కొట్టొద్దు



అమరచింత: ప్రవహించే నీటిలో ఈత కొడుతూ ప్రాణాలు పోగొట్టుకోవద్దని జూరాల ఎడమ కాల్వ వద్ద అమరచింత పోలీసులు సందర్శకులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ఎస్‌ఐ జగన్మోహన్ మాట్లాడుతూ ఐజకు చెందిన మహబూబ్‌పాషా సోమవారం జూరాల ప్రధాన ఎడమ కాల్వలో స్నానం కోసం వెళ్లి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందిన విషయాన్ని సందర్శకులు, యువకులకు తెలియచేశారు. జూరాల జలాశయం బ్యాక్ వాటర్‌లో, దిగువ నదిలోకి ఎవ్వరూ వెళ్లరాదని సూచించారు. ప్రవహించే నీటి వేగాన్ని గుర్తించ లేకపోతుండటంతో కాల్వలో పలువురు గల్లంతువుతున్నారని ఎస్‌ఐ తెలిపారు.

చిట్టెం నర్సిరెడ్డికి ఘన నివాళి

ఆత్మకూర్: దివంగత ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డి, ఆయన తనయుడు చిట్టెం వెంకటేశ్వర్‌రెడ్డి 18వ వర్ధంతి సందర్భంగా మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ఆయన సమాధుల వద్ద ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీను, వైస్‌ఎంపీపీ కోటేష్, రవియాదవ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, రాజేందర్‌సింగ్, వేణుగోపాల్ రెడ్డి, నాగబూషనంగౌడ్, కౌన్సిలర్లు మండ్ల రామకృష్ణ, చెన్నయ్య, పోషన్న, తబస్సుం మోసిన్, సర్పంచ్‌లు అంజి, తుకరాం, ప్రకాష్, కోఆప్షన్ రియాజ్‌అలీ, మహబూబ్‌పాష తదితరులు పాల్గొన్నారు.







శ్రీరంగాపురంలో జాతీయ నాయకుల వేషాధారణలో చిన్నారులు



మదనాపురంలో..



పాన్‌గల్‌లో పోలీస్ స్టేషన్‌లో..

మది నిండా మువ్వన్నెల జెండా

సాక్షి, నెట్‌వర్క్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. అంతక ముందు మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. యువత జాతీయ పతాకాలతో వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శిరీష, తహసీల్దార్లు బాల్‌రెడ్డి, చక్రపాణి, అబ్రహంలింకన్, యాదగిరి, మురళిగౌడ్, వరలక్ష్మి, పాండు నాయక్, లక్ష్మి, షేక్‌చాంద్‌పాషా, రాజు, ఎంపీడీఓలు శ్రీపాద, సుదర్శన్, ప్రసన్నకుమారి, జ్యోతి, మున్సిపల్ చైర్మన్లు గట్టుయాదవ్ సుఖేశిని, మంగమ్మ, ఎద్దుల కరుణశ్రీ, కమిషనర్లు విక్రమసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపీపీలు తూడి మేఘారెడ్డి, మామిళ్లపల్లి శ్రీధర్‌రెడ్డి, పద్మావతి, కిచ్చారెడ్డి, గాయత్రి, కమలేశ్వర్‌రావు, కృష్ణానాయక్, ఆవుల శైలజ, సంధ్య, సేనాపతి, బంగారు శ్రీను, గుంత మౌనిక, జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, జెడ్పీటీసీలు సామ్యనాయక్, భార్గవి, సీఐ రత్నం, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐలు మంజునాథ్‌రెడ్డి, వేణు, మురళి, నాగన్న, వెంకటస్వామి, శ్రీహరి, జగదీశ్వర్, జగన్మోహన్, నరేందర్, సింగిల్ విండో చైర్మన్లు విష్ణువర్ధన్‌రెడ్డి, గౌని కోదండరాంరెడ్డి, కొట్టం వంశీధర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, గాడి కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎంఈఓలు లక్ష్మణ్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ ప్రకాశంశెట్టి, రాధ, పీహెచ్‌సీపై డాక్టర్లు హరినాథ్‌రెడ్డి, భవాని, రాముడు, వంశీకృష్ణ, ఏఓలు సాజీద్‌రహమన్, చంద్రమౌళి, డాకేశ్వర్‌గౌడ్, ట్రాన్స్‌కో ఏఈ చందన్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్లు శ్రావన్‌కుమార్‌రెడ్డి, ఎస్‌ఏ రాజు, హెచ్‌ఎం నిర్మలాదేవి, కురుమయ్య, వాణి , మాజీ మంత్రి చిన్నారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఆర్డీఓ పద్మావతి, ట్రాన్స్‌కో ఎస్‌ఈ నాగేంద్రకుమార్, చైర్మన్ గట్టుయాదవ్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టీపీసీసీ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



వనపర్తిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న రాజేంద్రప్రసాద్



పెబ్బేరులో..



ఆత్మకూర్‌లో..



దుప్పల్లిలో..



ఆత్మకూర్‌లో తహసీల్దార్ కార్యాలయం వద్ద..



అప్పారెడ్డిపల్లిలో..



పెద్దగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో..



ఆత్మకూర్‌లో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్జి శిరీష



అమరచింత మున్సిపల్ కార్యాలయం వద్ద..



పాన్‌గల్ ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



అమరచింతలో..



కొత్తకోటలో..



వీపనగండ్లలో..



వనపర్తిలో..



మనిగిళ్లలో..

కాల్వ పూడ్చిన వ్యక్తిపై చర్య తీసుకోవాలి

పెబ్బేరు రూరల్: సూగూర్‌లోని రామేశ్వరాపూర్ శివారులో గల జూరాల లింక్ కెనాల్ డీ19 మైనర్ కాల్వను పూడ్చిన రైతు సయ్యద్ ఆరిఫుద్దీన్‌పై చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 12ఏళ్లుగా ఈ మైనర్ కాలువ ద్వారా అనేక మంది రైతులు పంటలు పండిస్తున్నారని తెలిపారు. కానీ ఆరీఫుద్దీన్ తన పొలంలో కొత్తగా నాటిన పండ్ల తోట పాడవుతుందనే భయంతో సమీప రైతులకు, సంబంధిత అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాల్వను పూడ్చారని ఆరోపించారు. రైతులు పీజేపీ డీఈ దృష్టికి తీసుకెళ్లిన తరువాత ఈ కాలువ విషయంపై ఏఈ మతిన్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కాలువ పూడ్చిన వ్యక్తి, సంబంధిత రైతులు మాట్లాడుకోవాలని సూచించారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సయ్యద్ ఆరిఫుద్దీన్ తన పొలంలో జూరాల మైనర్ కాల్వ ఉండాలంటే రైతులకు కొన్ని షరతులు పెట్టి బాండ్ పేపర్‌పై సంతకాలు కావాలని డిమాండ్ చేయడంతో రైతులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని రైతులు వాపోయారు.



పూడ్చిన జూరాల మైనర్ కాల్వ

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

వీపనగండ్ల: కరోనా ఆపద సమయంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించిన తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని చేస్తున్న ఆందోళనలకు ప్రభుత్వం స్పందించడం లేదని, దీంతో ఈ నెల 16వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు సెకండ్ ఏఎన్‌ఎంలు మంగళవారం స్థానిక తహసీల్దార్ వరలక్ష్మికి నోటీసు అందించారు. న్యాయపరమైన తమ డిమాండ్లను ప్రభుత్వం సామరస్యంగా పరిష్కరించి సెకండ్ ఏఎన్‌ఎంలకు ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా బేషరతుగా రెగ్యులర్ చేయాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని ఏఎన్‌ఎంలు సుజాత, జయలక్ష్మి, జయమ్మ, రాజేశ్వరి, మల్లేశ్వరి, రాధిక వినతిపత్రంలో కోరారు.

హరితహారం మొక్కలు సంరక్షించాలి



మొక్కలు నాటుతున్న ఎంపీపీ మాలతి, జెడ్పీటీసీ సరోజ

అమరచింత: హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఎంపీపీ డాక్టర్ చుక్క మాలతి కోరారు. మండలంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణంలో మంగళవారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం హరితహారం కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తుందని, గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరిసేందుకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల ఆవరణలోని ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్కసరోజ, ఎంపీడీఓ జ్యోతి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, ఎంపీఓ నరసింహులు, ఏపీఓ బాలయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే మంచి భవిష్యత్

ఆత్మకూర్: మండలంలోని తిప్డంపల్లికి చెందిన విద్యార్థులకు నగదుతో పాటు వెండి పతకాలను మంగళవారం అందజేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రతి ఏడాది నగదు పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన మౌనికకు రూ.10వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన సింధుకు రూ.7,500, తృతీయ స్థానంలో నిలిచిన భానుప్రకాష్‌కు రూ.5వేలు నగదును సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కంబలాపురం రాము అందించారు. నెల్లూరు వెంకట్‌రెడ్డి కుమారులు వెంకట్రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి వెండి పతకాలు, రూ.10 వేలు నగదును అందించారు. ఎంపీటీసీ సుచరిత, మాజీ ఎంపీటీసీ శీశ్ల బలరాం మెమెంటోలు, నగదును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కాతె బుచ్చన్న, హెచ్‌ఎం కొండాపురం బాలరాజు, పాఠశాల చైర్మన్ నరసింహ, మాజీసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, పాండురంగ, శంకర్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జీపు యాత్రను జయప్రదం చేయాలి

వనపర్తి టౌన్: సంక్షేమ హాస్టళ్ల రక్షణ, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా చేపట్టే సమరభేరి జీపు యాత్రను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆది పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రచార ఆర్భాటంగా అద్దె భవనాలలో ప్రారంభించిన గురుకులాల్లో విద్యార్థులు సమస్యలతో కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యారంగం పరిస్థితి ఆగమ్య గోచరంగా మారిందని ఆరోపించారు. నూతన మండలాలైన అమరచింత, మదనాపురం, రేవల్లి మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. రామకృష్ణ, మల్లేష్, ప్రసాద్, శివ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

వీపనగండ్ల: ఎస్సీ రిజర్వేషన్ ఏ, బీ, సీ, డీ వర్గీకరణ సాధన కోసం ఆగస్టులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ మీసాల నాగరాజు మాదిగ అన్నారు. మంగళవారం సంగినేనిపల్లిలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీల ఎంపిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో వర్గీకరణ సాధన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కుర్మయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏర్పాటు

ఎమ్మార్పీఎస్ సంగినేనిపల్లి గ్రామ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మీసాల విశాల్, అధికార ప్రతినిధి వడ్డెమాన్ రాము, ఉపాధ్యక్షుడిగా అరుణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి జయరాములు, కోశాధికారిగా రాము, కార్యదర్శిగా శివశంకర్, ప్రచార కార్యదర్శిగా లోకేష్, కార్యవర్గ సభ్యులుగా నవీన్, రాజు, గౌరవ సలహాదారులుగా రమేష్, రాములను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పాన్‌గల్: మండలంలోని కేతేపల్లికి చెందిన సీఐ నరసింహ సోదరుడు కేతూరి నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి మంగళవారం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దీంతో పాటు ఇదే గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసి ఎమ్మెల్యే వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాముయాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ జైపాల్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, హన్మంతు రెడ్డి, పరమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లోనే ప్రసవం: తల్లి, బిడ్డ క్షేమం

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లి సమీపంలో అంబులెన్స్‌లోనే కాన్పు అయిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. అంబులెన్స్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. బుసిరెడ్డిపల్లికి చెందిన గర్భిణి రేణుకకు నొప్పులు వస్తున్నాయని సమాచారం ఇవ్వడంతో గ్రామం నుంచి ఆమెను అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలో నొప్పులు అధికం కావడంతో సిబ్బంది అంబులెన్స్‌లోనే ప్రసవం చేశారు. అనంతరం తల్లీబిడ్డను జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రానికి తరలించినట్లు పేర్కొన్నారు. తల్లి, బిడ్డ ఆరోగ్యంగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈఎన్‌టీ శశి, పైలెట్ మోసిన్ ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

పాన్‌గల్: ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం పోస్టర్లను మంగళవారం పీహెచ్‌సీ డాక్టర్ హరినాథ్‌రెడ్డి ఆవిష్కరించారు.కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామయ్య ఉన్నారు.

కేఎల్ఐ, భీమా కాల్వల్లో పూడిక తీయాలి



పెబ్బేరు రూరల్: వనపర్తి జిల్లాలోని కేఎల్ఐ, భీమా కాల్వల్లో ప్రవాహానికి ఆటంకంగా ఉన్న జమ్ము, పూడికను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ భీమా కాల్వల్లో పూడిక, జమ్ము పేరుకుపోవడంతో సాగునీరు ముందుకు వెళ్లకపోవడంతో కేతేపల్లి రైతులు ఆందోళన చెందుతున్నారని, కాల్వల పరిస్థితి అంతటా ఇదే విధంగా ఉందన్నారు. వేసవిలో కాల్వల్లో పూడిక, జమ్ము తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వర్షాలు మొకం చాటేయడంతో కాల్వ నీటిపైనే ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. పాన్‌గల్‌తో పాటు పలు గ్రామాలకు కేఎల్ఐ కాల్వల ద్వారా సాగునీరు రావాల్సి ఉండగా.. భీమా కాల్వకు మాత్రమే నీటిని వదిలారని, వెంటనే కేఎల్ఐ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రమేష్, తెల్లరాళ్లపల్లి ఉపసర్పంచ్ కాకం బాలస్వామి, నరసింహ, భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.